# గాంధీ మెమోరియల్ వద్ద ఘనంగా రిపబ్లిక్ డే (ఫోటోలు)

Posted by: Nageswara Rao Published: Thursday, January 28, 2016, 18:07 [IST]

టెక్సాస్‌లోని ఇర్వింగ్‌లో మహాత్మాగాంధీ మెమోరియల్ ప్లాజాలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలకు నార్త్ టెక్సాస్ మహాత్మాగాంధీ మెమోరియల్ బోర్డు భ్యులతో పాటు, డల్లాస్‌లోని ప్రముఖులు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు హాజరయ్యారు.

సందర్భంగా మహాత్మా గాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ ఛైర్మన్ డాక్టర్ ప్రసాద్ తోటకూర భారత తీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానమేనని గాంధీజీ బోధించిన విలువలను గురించి వివరించారు. భారత రాజ్యాంగం అధికారికంగా అమల్లోకి వచ్చిన సందర్భంగా ఈ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు.

ఈ చల్లటి వాతావరణంలో 67వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇండియా అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ అధ్యక్షురాలు ఇందు రెడ్డి మండాడి మాట్లాడుతూ గాంధీ మెమోరియల్‌ను సిటీ మధ్యలో నెలకొల్పడంలో మహాత్మా గాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ కీలకపాత్ర పోషించిందన్నారు.

రాబోయే రోజుల్లో కూడా అందరి మద్దతు తప్పక ఉండాలని ఆమె కోరారు. ఈ గణతంత్ర వేడుకలకు డాక్టర్ ప్రసాద్ తోటకూర, రావు కల్వల, తాయబ్ కుండావాలా, ఇందు మండాడి, షబ్నం మొద్గిల్, జాక్ గోద్వానీ, కుంటేష్ చోక్సీలతో పాటు కమల్ కౌశల్, జాన్ హామొండ్ పాల్గొన్నారు.



డల్లాస్‌లోని గాంధీ మెమోరియల్ వద్ద ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు.